క్లుప్తంగా

'ఈటల'ను కలిసిన నాయకులు



జనగామ: ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో శనివారం ఎమ్మెల్యే, బీజేపీ ఎలక్షన్ నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ను పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బల్లా శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. అలాగే కర్ణాటక రాష్ట్రం నుంచి నియోజకవర్గానికి రానున్న తిర్హాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే సిద్ధప్ప కల్లప్ప సవాడిని(సిద్ధూ సవాడి) కలిసి ఇద్దరిని సత్కరించారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



దేవరుప్పుల: ఆధ్యాత్మికత చింతన కోసం అన్ని వర్గాల ప్రజలకు తోడ్పాటు అందిస్తానని బీఆర్‌ఎస్ యువజన నాయకుడు, ప్రముఖ వ్యాపారి బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను సింగరాజుపల్లిలో నిర్మితమవుతున్న శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి గౌడసంఘం నాయకులు విరాళం కోరగా సానుకూలంగా స్పందించారు. సామాజిక అభివృద్ధికి పాటుపడుతున్నందుకు శ్రీకాంత్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షులు అటికం మల్లయ్య, గౌడ కులస్తుల ప్రతినిధులు వడ్లకొండ సోమయ్య, మేకపోతుల నరసయ్య, నర్సింహ్మగౌడ్ పాల్గొన్నారు.

కేసు నమోదు

చిల్పూరు: భూతగాదాలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మోతె కిష్టయ్య, మోతె రాములు, మోతె వెంకటయ్యలకు గ్రామ సమీపంలోని 139 సర్వేనంబర్‌లో 6 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమి ఉంది. ఆభూమిలో ముగ్గురు సాగు చేసుకుంటుండగా శనివారం అదే గ్రామానికి చెందిన మోతె జితేందర్, మోతె జిన్నలు వారిపనులను అడ్డుకుని ఈభూమి తమదని మీరెలా సాగుచేసుకుంటారని ముగ్గురిపై దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి ఇద్దరిపై కేసునమోదు చేసి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రిటైర్డ్ ఆఫీస్ సబార్డినేట్ సోమయ్య మృతి



దేవరుప్పుల: దేవరుప్పుల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుల తరహాలో క్రమశిక్షణ, సమయపాలన నేర్పించి పదవీ విరమణ పొందిన ఆఫీసు సబార్డినేట్(ఓఎస్) బోనగిరి సోమయ్య(85) శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త పల్లా సుందర్ రామిరెడ్డి, బస్వ మల్లేష్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దయాకర్, రవి, స్థానిక సర్పంచ్ రమాదేవి తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహంపై పుష్పగుచ్ఛం వేసి నివాళులర్పించారు.

ఆర్థికసాయం

మండల కేంద్రానికి చెందిన మన్నూరు అంజమ్మ మృతి చెందగా, బీఆర్‌ఎస్ మండల నాయకులు ఏల సోమ సుందర్ రూప్ రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. వెంకటయ్య, మల్లేష్, యాదగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేకలు మృతి

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్‌లో శనివారం భూక్యా తిరుపతికి చెందిన ఐదు మేకలు విద్యుదాఘాతానికి గురికావడంతో మృతి చెందగా దాదాపు రూ.60 వేల నష్టం వాటిల్లింది. రోజు మాదిరిగానే ఉదయం మేకలను మేతకు తీసుక వెళ్తుండగా గుగులోత్ తిరుపతికి చెందిన ఇంటికి ఉన్న సర్వీస్ వైరు మధ్యలో కట్ కావడంతో అది వాటర్ ట్యాంకుకు తగిలింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న మేకలు ఆ ట్యాంకు వద్దకు వెళ్లడంతో విద్యుదాఘాతానికిగురై మృతి చెందాయి. తనకు న్యాయం చేయాలని సర్పంచ్ రూప్లా నాయక్‌కు విన్నవించాడు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు చిక్కుడు పరశురాములు తల్లి కొమురమ్మ (62) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గబ్బెట చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉన్నారు.

గుంతల రోడ్డుతో అవస్థలు

● బాగుచేయాలని వాహనదారుల వేడుకోలు



కట్కూర్ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలు

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం, కట్కూర్ గ్రామాల మధ్య బంజేరు గ్రామానికి వెళ్లే దారి మధ్యలో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డుకు పెద్దపెద్ద గుంతలు పడటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ దారి గుండా కేసిరెడ్డిపల్లి, భోనకొట్లూర్, కన్నెబోయిన గూడెం, లక్ష్మాపూర్, కొడవటూర్ గ్రామాల ప్రజలు చేర్యాల పట్టణానికి వెళ్తారు. అలాగే వీఎస్ఆర్ నగర్ వద్ద నేషనల్ హైవే రోడ్డు ఉండడంతో అక్కడ ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేసి హైదరాబాద్, కరీంనగర్, సిద్దిపేట తదితర పట్టణాలకు వివిధ పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తారు. బండనాగారం, బంజేరు గ్రామాల నుంచి విద్యార్థులు ప్రతి రోజు కట్కూర్‌లో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి వస్తుంటారు. అలాంటి రోడ్డు గుంతలమయం కావడంతో చాలా మంది వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కారుల్లో వేళ్లే వారు గుంతలను చూసి వెనక్కి వచ్చి చుట్టూ తిరిగి వెళ్లుతున్నారు. ఇటీవల ఆ దారి గుండా వచ్చిన పలు వాహనాలు అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడిన ఘటనలు కూడా ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అధ్వానంగా ఉన్న రోడ్డుకు మరమ్మతు పనులను చేయాలని, అలాగే బీటీ వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఆ దారిలో ప్రయాణం నరకం



బండనాగారం, కట్కూర్ గ్రామాల మధ్యన ఉన్న రోడ్డు అధ్వారంగా ఉండడంతో ప్రయాణం నరకంలా ఉంటుంది. రోడ్డుపై ఉన్న గుంతల్లో వాహనాలు అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. చేర్యాల పట్టణానికి వెళ్లడానికి చుట్టూ తిరిగి వెళ్తే ఎక్కువ దూరం వస్తుంది. వాహనదారులు చాలా అవస్థలు పడుతున్నారు. వెంటనే రోడ్డును బాగుచేయాలి.

- చిక్కుడు భాను, బండనాగారం

బీటీ రోడ్డు మంజూరు చేయాలి



బండనాగారం నుంచి కట్కూర్ గ్రామానికి వచ్చే మట్టి రోడ్డుపై బీటీ రోడ్డు మంజూరు చేయాలి. వర్షాలకు రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి ప్రయాణం ఇబ్బందింగా మారుతోంది. ప్రతీ సంవత్సరం గుంతల్లో మట్టి పోయిస్తున్నా కొద్ది రోజుల తర్వాత ఎప్పటిలా గుంతలు పడుతున్నాయి.

- మూసిని సునీత, సర్పంచ్ కట్కూర్

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



మాట్లాడుతున్న రాంసింగ్



మాట్లాడుతున్న డాక్టర్ రవిరాథోడ్

దేవరుప్పుల: ఎస్టీ సామాజిక వర్గాన్ని విభజన చేస్తామన్న టీపీసీసీ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సత్వరమే వెనక్కి తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గిరిజన విభాగం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి గిరిజనులపై చిత్తశుద్ధి ఉంటే.. సీఎం కేసీఆర్ గిరిజనులకు పెంచిన 10 శాతం రిజర్వేషన్ అమలుకు మద్దతు తెలుపాలని హితవు పలికారు. మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్, మండల ఎస్టీ ఫోరం అధ్యక్షులు బానోత్ రాజన్న,ఎస్టీ సామాన్యయ కమిటీ సభ్యులు రమేష్, సర్పంచ్ కొక్య నాయక్, నెహ్రు, మండల నాయకులు మంగ్తనాయక్,పవన్, లాలు, దేవా, కిషన్,జెహేందర్, సంతోష్, రవి, బాలు, అమర్సింగ్, కిషన్‌నాయక్ , శ్రీను పాల్గొన్నారు.

గిరిజనుల జోలికొస్తే సహించేది లేదు

పాలకుర్తి: ఎవరైనా గిరిజనుల జోలికొస్తే సహించేది లేదని బంజారాల సంఘం నాయకుడు డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. కొందరి రాజకీయ ప్రయోజనాల కోసం బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలించాలని కుట్రలు పన్నుతున్నారని ఇది సరికాదన్నారు. మండల కేంద్రంలో బంజారాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగరాజునాయక్, వెంకట్‌నాయక్ ఉన్నారు.

నిధుల కేటాయింపులో అన్యాయం



నిరసన తెలుపుతున్న సర్పంచ్ తదితరులు

● విశ్వనాథపురం సర్పంచ్, గ్రామస్తుల నిరసన

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ పంచాయతీ జనాభా విషయంలో అధికారులు చేసిన తప్పు కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని విశ్వనాథపురం సర్పంచ్ అనుమాండ్ల మల్లేశం అన్నారు. ఈ మేరకు సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి శనివారం జీపీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గతంలో విశ్వనాథపురంలో కలిసి ఉన్న చంద్రుతండాను 2018లో జీపీ చేశారని, అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం విశ్వనాథపురం జనాభా 1,100 ఉండగా అధికారులు 600గా నమోదు శారని చెప్పారు. దీంతో గ్రామానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు చంద్రుతండా గ్రామ పంచాయతీకి వెళ్తున్నాయని పేర్కొన్నారు. ఈ విషయమై కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. అయితే గృహలక్ష్మి పథకంలో విశ్వనాథపురం గ్రామానికి 33 ఇళ్లు ఇస్తామని ఇటీవల ఎమ్మెల్యే రాజయ్య ప్రకటించారని, జనాభా లెక్కల్లో తప్పు కారణంగా 10 ఇళ్లే గ్రామానికి వస్తున్నట్లు తెలిసిందని అన్నారు. కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసు నర్సయ్య, నాయకులు కంజర్ల యాదగిరి, కేశోజు యాదగిరి, మొలుగూరి శ్రీను, కంజర్ల అశోక్, చిలగాని కట్టమల్లు, గుర్రపు కొమురయ్య, పోలె యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికి టికెట్ ఇవ్వొద్దని నిరసన



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న రాజయ్య వర్గీయులు

రఘునాథపల్లి/జఫర్‌గఢ్/చిల్పూరు: అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల్లో ఉండే ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకే రానున్న ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని.. ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఇవ్వొద్దని.. ఎమ్మెల్యే వర్గీయులు శనివారం రఘునాథపల్లి, జఫర్‌గఢ్, చిల్పూరు మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. అనంతరం కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేశారు. పోలీసులు చేరుకొని నిరసన తెలుపుతున్న నాయకులను పార్టీ కార్యాలయాలకు పంపించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీటీసీ శాగ నాగరాజు, వారాల రమేష్, శివరాత్రి రాజు, మడ్లపల్లి సునిత, తిప్పారపు రమ్యబాబురావు, శాగ సురేష్, శంకర్, ముసిపట్ల అశోక్, శ్రీకాంత్, మమత, మదార్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రూపు రాజకీయాలు చేస్తున్న కడియం'

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గ్రూపు రాజకీయాలు చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ, ఘన్‌పూర్ సర్పంచ్‌తో కలిసి శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్‌లో శుక్రవారం సమావేశంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తన స్థాయిని విమర్శించి గీకుడు, గోకుడుగాళ్లు, అవినీతిపరులు, భూకబ్జాదారులు నియోజకవర్గంలో ఉన్నారని, తాను వస్తున్నానంటే భయపడుతున్నారని అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఎంపీపీరేఖగట్టయ్య, సర్పంచ్ సురేష్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గణేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, సుజాత, మల్లేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

లింగాలఘణపురం: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి.. ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసు ఆధ్వర్యంలో నిరసన చేపట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. శ్రీహరి, కరుణాకర్, రవి, విష్ణు, పూర్ణచందర్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

పాలకుర్తి: మండలంలోని వల్మిడి గుట్టపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధి పనులను శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కడియంను కలిసిన మైనార్టీ నాయకులు

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ మైనార్టీ నాయకులు ఎండి ముజిబ్ ఆధ్వర్యంలో జమా మసీదు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ అధ్యక్షుడు అఖిల్‌మైనోద్దిన్, మహబూబ్‌అలీ, దస్తగిరి, జాఫర్, అబ్బాస్‌ఖాన్, చాన్‌పాష ఉన్నారు.

నిధులు మంజూరు చేయండి

చిల్పూరు: గ్రామాభివృద్ధికి ఎమ్మెల్సీ కోటా నుంచి ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని చిన్నపెండ్యాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు శనివారం కడియం యువసేన మండల అధ్యక్షుడు ఇల్లందుల విజయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిశారు. లింగారెడ్డి, నాయకులు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం

కొడకండ్ల: లయన్స్‌క్లబ్ తొర్రూరు ఆధ్వర్యంలో నూతనంగా కొడకండ్లలో లయన్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసిన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. శుక్రవారం రాత్రి మండలకేంద్రంలో పద్మశాలి మార్కండేయ భవనంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడకండ్ల టౌన్ చైర్మన్‌గా పేరం రాము, కార్యదర్శిగా దొర్నం ప్రభాకర్, కోశాధికారిగా గాజుల రాములుతో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

సన్మానం

చిల్పూరు: ఈనెల 15న జిల్లా కేంద్రంలో బాగం లక్ష్మీ ప్రసన్న దేవాదాయ శాఖ ఉత్తమ కార్యనిర్వహణ అధికారిగా అవార్డు పొందిన సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో చైర్మన్, ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీదర్‌రావు-కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు సన్మానించారు. కార్యక్రమంలో డీటీ విమల, సిబ్బంది ఉన్నారు.

ఎస్సైకి..

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కందుకూరు సోనీ ఎస్సైగా ఎంపిక కావడంతో కల్లు గీతా కార్మిక సంఘం నాయకులు శనివారం జీపీ కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు. సర్పంచ్ వెంకట్‌గౌడ్, ఎంపీటీసీ నర్సమ్మ, బూడిద గోపీ, వెంకటయ్య, శ్రీనివాస్, శంకరయ్య తదితరులు ఉన్నారు.

అన్నదానం

జఫర్‌గఢ్: శ్రావణ మాసంలో లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకునే భక్తుల కోసం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. సంఘం జిల్లా నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, రమేష్, పాలకుర్తి రాజన్న, బొనగిరి నాగరాజు, శ్రవణ్‌కుమార్, సీతరాములు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో గడప పూజ

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాయలంలో గడప పూజను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం నూతన గడపను పెట్టారు. నిర్వాహకులు కొల్ల వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, రాపెల్లి చెక్రపాణి, జంగిలి రజిత, ఎర్రోజు శ్రీనవాస్, రాంబాబు , రాపెల్లి పార్వతమ్మ పలువురు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు

పాలకుర్తి టౌన్: రాజ్యాంగం కల్పించిన ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాని శనివారం తెలంగాణ ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలలో పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో 5కే రన్ నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కలిగిఉండాలని సహాయ ఎన్నికల అధికారులు, కొడకండ్ల తహహసీల్దార్ సిహెచ్ అంజయ్య, తొర్రూరు తహసీల్దార్ వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తాను కచ్చితంగా ఓటు వేస్తాననే నినాదంతో ఎన్నికల పరుగు నిర్వహించారు. రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్, పెద్ద వంగర తహసీల్దార్ మహేందర్,దేవరుప్పుల తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, పాలకుర్తి నియోజవర్గ ఎన్నికల నాయబ్ తహసిల్దార్ మందడపు రామారావు, ఏసీపీ సురేష్, సీఐ విశ్వేశ్వర్, ఎస్సై టీ శ్రీకాంత్, సర్పంచ్ యాకాంతరావు, పుల్లిగిళ్ల సుధాకర్, రెవెన్యూ, ఎంపీడీఓ, సీడీపీఓ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



దాగురే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఫొటోగ్రాఫర్లు

తరిగొప్పుల/బచ్చన్నపేట/నర్మెట/పాలకుర్తి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను తరిగొప్పుల, బచ్చన్నపేట నర్మెట మండలకేంద్రాల్లో ఫొటోగ్రాఫర్లు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాక్వెస్ మాండే డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, అసోసియేషన్ జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి సుంకరి యాదగిరి, నాం శ్రీనివాస్, సుధాకర్, రమేష్, సదానందం ,పటూరి శ్రీనివాస్, బొమ్మగాని ప్రదీప్,రాపోలు రాంబాబు, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీనియర్ ఫొటోగ్రాఫర్‌కు..

లింగాలఘణపురం: నెల్లుట్లకు చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ యెనగందుల భాస్కర్‌ను ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

'సెయింట్ పాల్స్'లో వెజిటబుల్ ఫ్రూట్ కార్వింగ్



వెజిటబుల్ ఫ్రూట్ కార్వింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని నెహ్రు పార్క్ వద్ద గల స్థానిక సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో వెజిటబుల్ ఫ్రూట్ కార్వింగ్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కురగాయలు, పండ్లతో పలు రకాల అందమైన ఆకృతులు తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ మరియా జోసెఫ్ మాట్లాడారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

'కొమ్మూరి' ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు



నర్మెట నుంచి తరలివెళ్తున్న నాయకులు

నర్మెట/తరిగొప్పుల: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొమ్మూరి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో జనగామకు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. మండల బీసీ సెల్ అధ్యక్షుడు చెవుల పరశురాములు, భూక్య నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పండ్ల బాలనర్సు, మాజి సర్పంచ్ వగలబోయిన యాదగిరి, బూస అంజయ్య, మాజీ ఎంపీటీసి బైరగోని సురేందర్, ప్రెజ్ఞాపురం శ్రీధర్, సానాది పోషయ్య, వగబోయిన యాదగిరి, పోషయ్య, నాం శ్రీనివాస్,మంద చంద్రయ్య, ఉషాకిరణ్, మహేందర్, కత్తుల సాయిరెడ్డి, గాలి ఐలయ్య ఉన్నారు.

విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కాళహస్తి

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని స్థానిక ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జి.కాళహస్తి అన్నారు. కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ సమ్మయ్య, జయచందర్, పవన్‌కుమార్, పీడీ శ్రీనివాస్, పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ తిరుపతి, సెక్రటరీ ఎల్లేష్, కోశాధికారి శోభన్‌బాబు, జాయింట్‌సెక్రటరీ బండి రాజు, సంధ్యారాణి, సౌజన్య, నరేందర్, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని సెక్టోరియల్ అధికారి తోట రాజు అన్నారు. శనివారం పట్టణంలోని గణేష్‌వాడ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కమలాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: విద్యార్థుల విద్యాభివృద్ధికి అందరు పాటుపడాలని కస్తూర్బా పాఠశాల ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ బానోతు దుర్గనాయక్ కోరారు. మండల కేంద్రంలో కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలను శనివారం నిర్వహించారు. కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ దుర్గానాయక్ మాట్లాడుతూ చదువులో బాలురుల కంటే బాలికలే ఎక్కువగా రాణిస్తున్నారన్నారు. అనంతరం పాఠశాలకు రూ.4 వేల విరాళాన్ని అందజేశారు. ప్రిన్సిపాళ్లు శ్రీకాంత్, సిహెచ్ స్వప్నతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గద్దర్ సంతాప సభను విజయవంతం చేయండి

జనగామ రూరల్: ప్రజా గాయకుడు గద్దర్ సతాప సభను ఈనెల 24వ తేదీన జనగామలో నిర్వహిస్తున్నామని జాతీయ మానవ హక్కుల రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌లో తాళ్లపల్లి శివరాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గద్దర్ కుమారుడు సూర్యం, కూతురు వెన్నెల విమలక్క, ఏపూరి సోమన్న రానున్నారని కవులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో రాజేందర్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులకుమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్ వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం డిమాండ్ చేశారు. కళాశాల విద్యార్థుల వసతిగృహంలో సమరభేరి సైకిల్‌యాత్ర కార్యక్రమంలో భాగంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులతో కలిసి ఆయన శనివారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడేళ్లుగా రూ.5,177 కోట్లు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ ప్రభుత్వం విడుదల చేయడం లేదన్నారు. దీంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమరభేరి సైకిల్ యాత్ర బృందం నాయకులు సందీప్, లవకుమార్, యాకన్న, రంజిత్, మోహ, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

వెనక్కి పోయిన 'రుణమాఫీ' జమచేయండి

చిల్పూరు: రైతులకు రుణమాఫీ కింద విడుదల చేసిన డబ్బులు వెనక్కి పోయాయంటూ బ్యాంకు అధికారులు చెబుతున్నారని వాటిని వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలంటూ మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు ఎదుట శనివారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వెన్నం మాధవరెడ్డి, బిల్ల రాజు, చింతల రాయుడు, మాదిరెడ్డి మోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ 2018లో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు సంబంధించిన రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రుణమాఫీ అయినట్లు తమ ఫోన్‌కు మెసేజీలు వచ్చాయన్నారు. తీరా బ్యాంకుకు వస్తే అకౌంట్‌లో డబ్బులు లేవంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం, బ్యాంకు అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సురేష్‌బాబును వివరణ కోరగా రైతులకు చెందిన బ్యాంకు అకౌంట్‌లు ఫ్రీజ్ కావడం, క్లోజ్ అవడం, ఖాతాదారులు డిఫాల్టర్లుగా మారడం, పాతఖాతాల వివరాలే వ్యవసాయ శాఖ వద్ద ఉండడంతో ఈ సమస్య ఏర్పడిందని అన్నారు.